RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి14 పేజీలు 08 శనివారం28 జూన్ 2025

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

# ప్రాజెక్టులపై సర్కారు మొద్దునిద్ర



మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్ సర్కారు చేతగానితనంతో నిన్న జూరాల, నేడు మంజీర ప్రమాదంలో చిక్కుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ మాత్రం మొద్దునిద్ర వీడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శుక్రవారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. మంజీరాకు మరమ్మతులు చేయాలని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్వో) మార్చి 22న ఇచ్చిన నివేదికను నిర్లక్ష్యంగా పక్కనబెట్టడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. జూరాల జలాశయం ప్రమాదంలో పడి 24 గంటలు గడవకముందే హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు అందించే మంజీరా బరాజ్‌ను కూడా ప్రమాదంలో పడేయడం కాంగ్రెస్ నేరపూరిత నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నదని దుమ్మెత్తిపోశారు.



# సీఎం కాన్వాయ్ వాహనాల్లో నీళ్లు కలిపిన డీజిల్...

మన సాక్షి గొంతుక డెస్క్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. రాట్లాంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గురువారం రాత్రి రోడ్డు మార్గంలో తన కాన్వాయ్ తో బయల్దేరారు. ఈ క్రమంలో దోసిగావ్ అనే ప్రాంతంలో ఉన్న శక్తి ఫ్యూయెల్ పెట్రోల్ పంప్ వద్ద కాన్వాయ్ లోని వాహనాలన్నింటికీ డీజిల్ కొట్టించారు. అంతవరకూ అంతా బాగానే ఉంది.ఆ తర్వాత కొంతదూరం ప్రయాణించగానే సీఎం కాన్వాయ్ లోని మొత్తం 19 వాహనాలు ఒక్కొక్కటిగా ఆగిపోసాగాయి. ముందుకు కదలకుండా మొరాయించాయి. దీంతో.. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో ఆ వాహనాలను తోసుకుంటూ రోడ్డు పక్కకు తీసుకెళ్లారు. మరోవైపు విషయం తెలుసుకున్న స్థానిక యంత్రాంగం హుటాహుటిన అక్కడికి చేరుకుంది.ఈ క్రమంలో... ఎందుకు ఇలా జరిగిందనే విషయం తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన అనంతరం.. డీజిల్ ట్యాంక్ తెరిచిచూస్తే అందులో నీళ్లు కన్పించాయట. ఈ సమయంలో.. అంతకముందే వాహనాల్లో నింపిన డీజిల్ ను బయటకు తీయగా.. అందులో సగానికి సగం నీరు కలిపినట్లు గుర్తించారంట.దీంతో... అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి తనిఖీ చేయగా.. అప్పటికే ఆ బంక్ లో డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదేవిధమైన ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారంట. దీంతో... రంగంలోకి దిగిన సంబంధిత అధికారులు తనిఖీ చేసి, కల్తీని నిర్ధారించి, ఆ బంక్ ను సీజ్ చేసి, దర్యాప్తు చేపట్టారు.

# జూబ్లీహిల్స్ తెరపైకి విజయారెడ్డి.


మన సాక్షి గొంతుక డెస్క్ 2023లో జరిగిన ఎన్నికల్లో ఈ స్థానం నుంచి



కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీచేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనార్టీ ఓటర్లు దాదాపు 90 వేల వరకు ఉండటంతో వ్యూహాత్మకంగా ఆయనను రంగంలోకి దింపింది కాంగ్రెస్. అయితే ఆయన అప్పటికే రెండుసార్లు గెలిచిన మాగంటి గోపీనాథ్ చేతిలో సుమారు 16 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇప్పుడు అనుకోకుండా ఉప ఎన్నిక జరుగుతుండటంతో మళ్లీ పోటీకి రెడీ అవుతున్నారు అజారుద్దీన్. కానీ, కాంగ్రెస్ ఈ దఫా అజారుద్దీన్ స్థానంలో మాజీ మంత్రి పి.జనార్ధన్ రెడ్డి కుమార్తె విజయారెడ్డిని పోటీకి పెట్టాలని ఆలోచన చేస్తోందని ప్రచారం జరుగుతోంది.విజయారెడ్డి గత ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఒకప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగంగా ఉండేది. రాష్ట్ర విభజనకు ముందు ఖైరతాబాద్ నుంచి విజయారెడ్డి తండ్రి పి.జనార్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించేవారు. ఆయన వారసురాలిగా విజయారెడ్డిని బరిలోకి దింపితే విజయం సాధించవచ్చని కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. జనార్ధన్ రెడ్డికి ప్రస్తుత జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో భారీ సంఖ్యలో అనుచరులు ఉన్నారని అంటున్నారు. ప్రస్తుతం విజయారెడ్డి ఖైరతాబాద్ కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నా, ఇప్పుడు అక్కడి సిటింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరడంతో విజయారెడ్డికి ప్రత్యామ్నాయం చూపినట్లు కూడా అవుతుందని అంటున్నారు.

# నేరస్థులకు రాష్ట్రంలో చోటు లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. సీబీఎన్ ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టాం. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి.



# ఆటో కార్మికులకు భద్రత కల్పించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం హరీశ్‌రావును పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కలిశారు.



# ఆ కుట్రలు సాగనివ్వం

మన సాక్షి గొంతుక డెస్క్ ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ వ్యాఖ్యలకు రాహుల్ గాంధీకౌంటర్ ఇచ్చారు. శుక్రవారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర బయటపడిందని అన్నారు.ఆర్ఎస్ఎస్ ముసుగు తొలగిపోయిందని చెప్పారు. రాజ్యాంగాన్ని రద్దుచేసే దేశంలో మనుస్మృతిని అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కలలో కూడా ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలను సాగనివ్వమని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా, రాజ్యాంగ పీఠిక నుంచి 'సోషలిస్ట్, సెక్యులర్' పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.



## బేగంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ బేగంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని బేగంపేటలోని బ్రాహ్మణ బస్తీలో పనులను ప్రారంభించామని త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అధికారులకు ఎమ్మెల్యే సూచించారు అనంతరం ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటికి పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బేగంపేట డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 90 రోజుల ఉజ్జయిని మహంకాళి హుండీ ఆదాయం లెక్కింపు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 90 రోజుల కాల వ్యవధికి సంబంధించిన మహంకాళి ఆలయం హుండీలను లెక్కించగా నగదు 5.24.47.518 రాగా కాయిన్స్ రూపంలో 2.07.151 వచ్చిందని బంగారం వెండి కూడా వచ్చినట్లు ఆలయ ఈవో జి మనోహర్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగనున్న బోనాల జాతర నేపథ్యంలో హుండీల లెక్కింపు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు సత్యమూర్తి ఫౌండర్ మెంబర్స్ సూరిటి రామేశ్వర్ కామేశ్వర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను సన్మానించిన 21వ వార్డు ప్రజలు



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 27 (మన సాక్షి గొంతుక):నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గా ద్యారపోగు వెంకటేష్, కమ్మర్ రహిమాన్ గార్లకు దళితవాడ 21 వ వార్డు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు బి21వ వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ శ్రీనివాసులు గంధం రవి శ్రీ గంధం మహేష్ ఈరపోగు అంజి మున్సిపల్ లక్ష్మణ్ 21 వ వార్డు ఆర్పి లీలా జ్యోతి జి ఆనంద్ జి కృష్ణమ్మ వెంకటమ్మ కొత్తపేట చంద్రమ్మ గంధం లక్ష్మీ దేవమ్మ గంధం తిరుమలమ్మ అందరు కలిసి నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ కమ్మర్ రహిమాన్ గార్లకు స్వీటు తినిపించి శాలువా కప్పి ఘనంగా సన్మానించిన దళితవాడ 21 వ వార్డు ప్రజలు



## మేంటేపల్లి బీ అర్ యస్ పార్టీ నాయకుడి పరామర్శించిన... సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 27 (మన సాక్షి గొంతుక) వనపర్తి మండలం, మెంటేపల్లి గ్రామానికి చెందిన,బీ అర్ యస్ నాయకులు మాన్యం తిరుపతయ్య గత పది రోజుల క్రితం గుండె పోటు తో ఆపరేషన్ చేయించారు ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడిమాజీ మంత్రి వెంట వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం చిట్యాల రాము శ్రీను రామకృష్ణ చిన్న రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు మనిష్ గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు మరియు గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మత్తు వద్దు... భవితే ముద్దు: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మత్తు వద్దు... భవితే ముద్దు అని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మునిసిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాంటీ డ్రగ్స్ పై నిర్వహించిన పోటీలలో 400 మంది విద్యార్థులు పాల్గొనగా.. విజేతలకు సీఐ బహుమతులు అందజేశారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అందులో భాగంగానే కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పైకి పూల వ్యాపారం.. లోన దొంగతనం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ చందానగర్ ప్రాంతానికి చెందిన బల్లాసాగర్ అనిల్ పైకి పూల వ్యాపారం చేస్తూ కాలనీవాసుల్లో మంచి పేరు సంపాదించి లోన మాత్రం దొంగతనాలు చేస్తూ పబ్బం గడుపుతున్న ఈ కిలాడి ని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఈజీ మనీ కోసం అలవాటు పడిన అనిల్ రైళ్లలో దొంగతనం చేస్తూ రైల్వే పోలీసులకు పట్టుబడ్డాడు. లింగంపల్లి రైల్వే స్టేషన్ లో పట్టుకున్న పోలీసులు అతని నుంచి 20 లక్షల విలువ చేసే 200 గ్రాముల బంగారం నగలు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే అర్బన్ డిఎస్పి జావేద్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇతనీ అరెస్ట్ లో కీలక పాత్ర పోషించిన సీఐ ప్రవీణ్ కుమార్ ను సిబ్బందిని డీఎస్పీ జావేద్ అభినందించారు.

## హాస్టల్ పై నుంచి దూకి విద్యార్థిని మృతి

మన సాక్షి గొంతుక : మంచిర్యాల మంచిర్యాలలో విషాద ఘటన చోటు చేసుకుంది ఎస్సీ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ హాస్టల్ భవనం పై నుంచి దూకిన విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది ఈ విషాద ఘటనపై అధికారుల ప్రవర్తన మరింత అనుమానాలకు తావిస్తోంది ఘటనపై ఎటువంటి అధికారిక ప్రకటన లేకుండానే శవాన్ని గుట్టుచప్పుడు కాకుండా కుటుంబానికి పంపే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారంస్థానికులు విద్యార్థినుల సహచరులు పలు సంఘాలు ఈ చర్యలపై నిరసన వ్యక్తం చేస్తున్నాయి విద్యార్థుల భద్రత మానసిక ఆరోగ్యం పట్ల వ్యవస్థ నిర్లక్ష్యం చూపుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఈ ఘటన పై సమగ్ర విచారణ చేయాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పౌరసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిత్ భారత్ సంకల్ప సభ లో పాల్గొన్న... తల్లోజు ఆచారి




ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 27 ( మన సాక్షి గొంతుక ): ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిద్భారత్ సంకల్ప సభ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మండల్ నాయకులు పాల్గొన్నారు.



## ఇకనుండి ఇందిరా క్యాంటీన్లుగా అన్నపూర్ణ కేంద్రాలు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ జిహెచ్ఎంసి దేశంలోని తొలిసారిగా నిరుపేదల ఆకలి తీర్చాలని ఉద్దేశంతో హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ తో కలిసి భోజనం కేంద్రాలు ఏర్పాటు చేసింది. నిరుపేదలకు ఐదు రూపాయలకే భోజన సదుపాయం కల్పిస్తున్న అన్నపూర్ణ కేంద్రాల పేరు ఇకనుండి ఇందిరా క్యాంటీన్ గా మారనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 128 కేంద్రాల్లో ఈ అన్నదాన సదుపాయం అందుబాటులో ఉంది ఇప్పటివరకు భోజనం మాత్రమే అందిస్తున్న ఈ కేంద్రాల్లో ఇకనుండి భోజనంతో పాటు టిఫిన్ కూడా అందించనున్నట్లు స్టాండింగ్ కమిటీ తెలిపింది.

## ఆర్టీఏ కేంద్రాలపై ఏసీబీ మెరుపు దాడి.. 20 మంది ఏజెంట్ల అరెస్ట్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ మెరుపు దాడులు నిర్వహిస్తుంది. అవినీతి చర్యలను కట్టడి చేయడానికి అధికారులు గురు శుక్రవారాల్లో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ స్పెషల్ ఆపరేషన్ లో తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయంలో 20 మంది ఏజెంట్లను అరెస్టు చేశామని ఏసీబీ అధికారి శ్రీధర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఏసీబీ అధికారులు బృందాలుగా ఏర్పడి ఆర్టీఏ కార్యాలయాల్లో ఉన్న వాహన ధ్రువీకరణ పత్రాలు నగదు సెల్ఫోన్లను ఇతర కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఆర్టీఏ కేంద్రాలలో విచ్చలవిడిగా బ్రోకర్లు కస్టమర్ల నుండి వివిధ రూపాల్లో ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తూ అధికారులకు కూడా మూట చెప్పుతూ తతంగం జరిపిస్తున్నారని సమాచారం మేరకు ఏసీబీ అధికారులు ఆర్టీఏ ఆఫీసులపై స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్లుగా తెలుస్తుంది. నూతన వాహనదారులు నుండి అలాగే ఫిట్నెస్ కు వచ్చే వాహదారుల నుండి మితిమీరి వసూళ్లకు పాల్పడుతున్న బ్రోకర్ల నుండి వాహనదారులకు విముక్తి కలిగించే దిశగా ఈ స్పెషల్ ఆపరేషన్ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## "సత్యం మాట్లాడాలంటే సాక్ష్యం ఉండాలి...



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 27 (మన సాక్షి గొంతు క ): పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లోని అసలు హక్కులు మరచిపోయి, నార్లాపూర్ నుంచి ఏదుల వరకు లింక్ కెనాల్లు ఇప్పటికీ పూర్తికాలేదు" అన్న వాస్తవాన్ని వినిపించకుండా, "90% పనులు పూర్తయ్యాయి, నీళ్లు త్వరలోనే వస్తాయి" అంటూ చేసే ఊకదంపుడు మాటలు పూర్తిగా అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకరం అన్నారు. జూరాల ప్రాజెక్టు విషయమై, 62 గేట్లలో 58 గేట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని, మిగిలిన 4 గేట్లకు మరమ్మత్తులు చేపట్టామని, వాటినీ త్వరలోనే పటిష్టం చేస్తామన్నారు. గతంలో టెండర్లు పిలవకుండా, నిధులు మంజూరు చేయకుండా ఊర్కెకుగా మాట్లడిన %దీ=ూ% నాయకులు, నేడు ప్రాజెక్టులను తమదేనని చెప్పుకోవడం విచిత్రమన్నారు. "ప్రాజెక్టులపై నైతిక హక్కు కోల్పోయిన వారు ఇప్పుడు చైర్లు వేసుకుని ఉపన్యాసాలు ఇస్తుండటం హాస్యాస్పదం" అని విమర్శించారు. డిండి ప్రాజెక్టు విషయంలోనూ, మునుపటి ప్రభుత్వమే సర్వేలు ప్రారంభించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎవరిపై ఆరోపణలు వేయాలని ముందు ఆలోచించాలని సూటిగా వ్యాఖ్యానించారు."%మీూా, వీూ% ఎన్నికల్లో ఓడిపోయిన %దీ=ూ% నేతలు... లోకల్ బాడీ ఎన్నికల కోసం నీతిమాలిన ఆరోపణలు మానుకోవాలి," ప్రాజెక్టులు పూర్తిచేయగల సామర్థ్యం ఉంటే, మిగిలిన 10% పనులకు కావలసిన రూ.3000 కోట్లు తెచ్చి చూపించండి!" అనే సవాల్ కూడా విసిరారు. "వాస్తవాలు మాట్లాడని వారు, మా సీఎం గారి గురించి మాట్లాడే అర్హత కూడా లేదు" అని తేల్చిచెప్పారు.మిగిలిన ఎత్తుగడలు ఎన్నికల స్టంట్ తప్ప మరొకటి కాదని, ప్రజలు హాస్యంగా చూస్తున్నారని ముగించారు.



## నామ పూర్ లో క్షయ వ్యాధి
# అవగాహన ప్రోగ్రామ్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి నామాపూర్ %గ్రాఎజ% పోతుగల్ మండలం ముస్తాబాద్ లో క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. గీతాంజలి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ నామాపూర్ ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు. టి.బి సూపర్వైజర్ (%యిూ%) మహిపాల్, గారు మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 162 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 24 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 14 మంది సింటమేటిక్ వాళ్ళని %శ-ఘుఎ% కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. గీతాంజలి గారు , టి.బి సూపర్వైజర్ (%యిూ%) మహిపాల్, టిబి నోడల్ %జష్త్ర%. ప్రసాద్, %ఎ×ఎ% కౌన్సిలర్ సురేష్, %యు% ప్రకాష్, %మీూవూ% రజిత, రమ్య, ఏన్ ఎం లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## సిఎస్ రామకృష్ణ రావుని మర్యాదపూర్వకంగా
# కలిసిన ఎమ్మెల్యే నాగరాజు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నందు ఇటీవల నూతనంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.రామకృష్ణ రావు ఐ ఎ ఎస్ ను శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిసి కాలువతో సన్మానం చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సిఎస్ రామకృష్ణకి వివరించారు.




## గోల్కొండ జగదాంబికా అమ్మవారికి
# లాల్ దర్వాజా బంగారు బోనం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ బాజా భజంత్రీలు తీన్మార్ కోలాటాల మధ్య అంగరంగ వైభవంగా మొదలైన గోల్కొండ జగదాంబిక ఆషాడ మాస బోనాల సందర్భంగా లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం అధ్యక్షుడు మారుతీ యాదవ్ ఆధ్వర్యంలో గోల్కొండ జగదాంబ అమ్మ వారికి బంగారు బోనం పట్టు వస్త్రాలు ఓడిబియ్యం సమర్పించారు. పోతురాజు నృత్యాలతో లాల్ దర్వాజ నుండి బోనంతో ఊరేగింపుగా బయలుదేరి గోల్కొండ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి యాదవ్ మాట్లాడుతూ అమ్మవారికి ప్రతి సంవత్సరం లాల్ దర్వాజా నుండి గోల్కొండ అమ్మవారికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుండి భక్తులు పెద్ద సంఖ్యలో గోల్కొండకు తరలి వెళ్లారు.



## సికింద్రాబాద్ లో జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 27 హైదరాబాద్ జగన్నాథ రథయాత్రను సికింద్రాబాద్ సంగీత్ సర్కిల్ సెంటర్ వద్ద శుక్రవారం మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు చేసి రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా జగన్నాథుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సుభిక్షంగా ఉండాలని పంటల రాబడి లో రైతులు లాబించాలని మొక్కు కున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు హరికృష్ణ దాస్ సురేష్ రాధికా పతి ప్రభువు బిఆర్ఎస్ నేతలు ఆనంద్ పాటిల్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పోచమ్మ గుడి నిర్మాణానికి
## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విరాళం

లింగందన గ్రామ దేవాలయానికి 1 లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్సీ

కేశంపేట, జూన్ 27(మన సాక్షి గొంతుకకేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో కొత్తగా నిర్మించనున్న పోచమ్మ గుడికు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళాన్ని అందజేశారు. గ్రామస్థులు ఆలయ నిర్మాణాన్ని కోరడంతో, వారి మనోభావాలను గౌరవిస్తూ ఎమ్మెల్సీ స్పందించారు. లింగందాన గ్రామ పెద్దల చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామ దేవతలకు ఆలయ నిర్మాణం జరగడం అనేది ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఎంతో అవసరం. ప్రజల అభ్యర్థనపై స్పందించి నా వంతుగా సహాయాన్ని అందజేశాను. దేవాలయం త్వరితగతిన పూర్తవాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి నాకు తోచినంత చేయడానికి సిద్ధంగా ఉన్నాను," అన్నారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటీసీ రాంచందర్, అలాగే గ్రామస్తులు క్రిష్ణయ్య, రామస్వామి, జంగయ్య ఇస్తారి, బాలయ్య, మల్లేష్, నాగరాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు మాట్లాడుతూ ఇలాంటి మంచి పని చేయడానికి ముందుకొచ్చిన ఎమ్మెల్సీ కి ధన్యవాదాలు. ఇది మా గ్రామానికి గొప్ప గౌరవం. ఆయన అండతో గుడి నిర్మాణం త్వరగా పూర్తవుతుంది," అంటూ ఆనందం వ్యక్తం చేశారు.




## వికలాంగుల్లో అపూర్వ ప్రతిభ

హైదరాబాద్, జూన్ 27 (మన సాక్షి గొంతుక): వికలాంగులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపగలరని, వారికి అవసరమైన వేదికలు కల్పిస్తే ఎదుగుతారని రాష్ట్ర సాంస్కృతిక సంస్థ చైర్మన్ తెలిపారు. నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హెలెన్ కెల్లర్ 145వ జయంతిని పురస్కరించుకొని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక-తెలంగాణ రాష్ట్ర కమిటీ, హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు



సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా చదువులో ప్రతిభ కనబర్చిన 30 మంది వికలాంగ విద్యార్థులకు రామిజా బీ మెమోరియల్ అవార్డులు అందజేశారు. హెలెన్ కెల్లర్ విద్యార్థులు చేసిన పాటలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వికలాంగులు ఒంటరి కాదు. వారికి సమాన అవకాశాలు లభించాలన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అంగవైకల్యం ఉన్నా పట్టుదలతో వారు విజయం సాధిస్తున్నారని కొనియాడారు.. సైగల భాష అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తసల్ప రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్, ప్రధాన కార్యదర్శి ఇమద్ ఖాన్, డాక్టర్ అనురాధ, వరమ్మ, వెంకటేష్, రాజు, కాషప్ప, ఉపేందర్, గంగాధర్, యశోద, అర్మూగం తదితరులు పాల్గొన్నారు.రంగారెడ్డి జిల్లా నుంచి హాజరైన ఆశన్న గారి భుజంగ రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భుజంగ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల ప్రతిభకు గుర్తింపు లభించేందుకు మద్దతు అవసరమన్నారు.




## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ
## మహేశ్వరం, కందుకూరు 12వ మండల మహాసభ

రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కేంద్రంలో ఎస్విజే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు , మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య, బాలాపూర్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులకు హాజరయ్యారు. మహేశ్వరం మండలం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల కార్యదర్శి పి. దేవేందర్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మాచారి 21 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది.కందుకూరు మండలం నూతన కమిటీ కే.రాజు కందుకూరు మండల కార్యదర్శి 9 మంది కౌన్సిల్ సభ్యులు,5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక చేయడం జరిగింది.కొత్తగా ఎన్నికైన మహేశ్వరం కందుకూరు కార్యదర్శిలకు మహేశ్వరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి బి దత్తు నాయక్ విప్లవ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తొర్రూర్ మున్సిపల్ కమిషనర్...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జూన్ 27.తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వక్కాల శ్యాంసుందర్ శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తొర్రూర్ మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధిపై ప్రజల అవసరాల కనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పట్టణ ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు కలగకుండా పరిపాలన సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిరుపేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కొమ్ము దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బోధనలు చెప్పే నైతిక హక్కు కవితకు లేదు

## బక్కని నర్సింలు ఘాటు వ్యాఖ్యలు




షాద్‌నగర్, జూన్ 25 (మన సాక్షి గొంతుక):తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు బీఆర్ఎస్ నేత కవితపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాడని ఆమె చేసిన విమర్శల్ని తిప్పికొట్టారు. "తీహార్ జైలు నుంచి బయటపడ్డ వ్యక్తి చంద్రబాబు లాంటి దేశ ప్రఖ్యాత అభివృద్ధి నేతను బోధించాలంటే అది రాజకీయ నీచత్వం కాక మరేమిటి?" అని ఘాటు ప్రశ్న సంధించారు.కవిత, బీఆర్ఎస్ నాయకుల విమర్శలు దౌర్భాగ్యకరమని, తెలంగాణ ప్రయోజనాల కోసమే పోలవరం%-%బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ చేపట్టారని నర్సింలు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు రాయలసీమకు నీటిని అందించడమే కాదు, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి కూడా మేలు చేసే ప్రాజెక్టుగా అభివర్ణించారు. "కల్వకుంట్ల కుటుంబ పాలనలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాలేదు. పాలనలో విఫలమైనవాళ్లు ఇప్పుడు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరం" అని వ్యాఖ్యానించారు."తెలంగాణలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎక్కడున్నాయి? ఉద్యోగాలు ఎక్కడ కల్పించారని చెబుతారు? బీఆర్ఎస్ పదేళ్ల పాలన అప్పులతో నిండిపోయింది. వారే ఇప్పుడు చంద్రబాబు నాయుడిపై నీచ స్థాయిలో వ్యాఖ్యలు చేయడం ఓ రాజకీయ డ్రామా" అని నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు."తెలుగుదేశం వల్లే కేసీఆర్ మొదటిసారి సీఎం అయ్యారు. ఆ పార్టీ ఆశయాలతోనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. అలాంటి పార్టీ వ్యవస్థాపకుడు చంద్రబాబును కించపరిచే హక్కు బీఆర్ఎస్‌కి లేదు" అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు బీఎస్ఆర్, బీజేపీ లాంటి పార్టీలు చేసే రాజకీయ మాయలను గుర్తిస్తున్నారని, తిరుగుబాటు ప్రారంభమైందని చెప్పారు."లిక్కర్ స్కాం వంటి అవినీతి వ్యవహారాల్లో నిమగ్నమైన బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు. బనకచర్లపై అసత్య ప్రచారం చేయడాన్ని ప్రజలు సహించరు. చంద్రబాబు లాంటి నాయకుడిపై నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని ప్రజలు చూస్తున్నారు. ప్రజలే తగిన బుద్ధి చెప్తారు" అని బక్కని నర్సింలు హెచ్చరించారు.

## భద్రత నియమాలు పాటించండి..
# ప్రమాదాలు నివారించండి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో విద్యుత్ వారోత్సో వాలు భాగంగా తుక్కుగూడ లోని లక్ష్మి గార్డెన్ లో మామిడిపల్లి సబ్ డివిజన్ మీటింగ్ కి రంగారెడ్డి జోన్ సిఈ పాండ్య , రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఈ గోపాల కృష్ణ , లైన్స్ డిఈ , కన్స్ట్రక్షన్ డి ఈ, ఏడిఈ మామిడి పల్లి శంకర్ , మహేశ్వరం ఏ ఈ, కందుకూరు ఏ ఈ, పహాడిషరీఫ్ ఏ ఈ, బాలాపూర్ ఏ ఈ మామిడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు





## జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ
# వేడుకలు ఘనంగా చేయాలి.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న" బక్కని రవి మాదిగ" ఎమ్మార్పీఎస్ పెండ్యాల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: యాచారం గణేష్ మాదిగఉపాధ్యక్షులు:- రవీందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి: జి.సురేష్ మాదిగ అధికార ప్రతినిధి: వై. రవీందర్ మాదిగ కార్యదర్శి:- శ్రీనివాస్ మాదిగప్రచార కార్యదర్శి: జంగయ్య మాదిగ ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :- విశ్వ తేజ మాదిగ ఉపాధ్యక్షులు:- వై.శివకుమార్ మాదిగ ఎంఎస్ పి కమిటీ:- వై . నరసింహ మాదిగ ఉపాధ్యక్షులు: నర్సింగ్ రావు మాదిగ అధికార ప్రతినిధి: నరింహ కార్యదర్శి: వై. ముత్యం ఎం ఈ ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు: టి.దర్శన్ మాదిగ ఉప అధ్యక్షులు: టి. సురేష్ మాదిగ అధికార ప్రతినిధి:టి. రమేష్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తగూడెం సామయ్య మాదిగ, తొంట రవి మాదిగ, కొత్తగూడెం జగన్ మాదిగ, యాచారం దశరథ మాదిగ, తొంట సురేష్ మాదిగ, యాచారం జంగయ్య మాదిగ, నందిగామ శ్రీనివాస్ మాదిగ, యాచారం భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ నాయక్ తెలిపారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ కొమ్మూరి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినప్పటి నుండి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కోసమే పరితపిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు మంత్రులను కలిసి నిధుల మంజూరుకు యత్నం చేస్తున్నారని అన్నారు.ప్రతాప్ రెడ్డి కృషి వలన జనగామ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని అందరితో కలిసి మెలిసి పలకరించే నాయకులు చాలా తక్కువ ఉంటారని అలాంటి నాయకులు జనగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు.జనగామ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో,అన్ని గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతాప రెడ్డి సారథ్యం లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్స పార్టీ ని దీవించడం ఖాయమని ఆయన తెలిపారు.

# శంకర్‌పల్లిలో గొల్లవాగు శుద్ధి, పలు వార్డుల్లో డీప్ క్లీనింగ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో గొల్లవాగులో పేరుకుపోయిన మట్టిని జేసీబీ ద్వారా శుక్రవారం తొలగించి డీప్ క్లీనింగ్ నిర్వహించారు. దీంతో పాటు వివిధ వార్డులలోని మోరీలలో కూరుకుపోయిన మట్టి, వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న
# యువ నాయకులు జెర్కోని రాజు

### -30 వేల రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మరోమారు మానవత్వం చాటుకున్న యువనాయకులు జెర్కోని రాజు. ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు చింతకింద నర్సింహ కూతురు హర్షిత. వయస్సు 9 సం సంవత్సరాలు. జిబిఎస్(గిలియన్-బారే సింద్రోమ్) కండరాల బలహీనతతో బాధపడుతున్న ఈ చిన్నారిని చూసి తరించిపోయిన జర్కోని రాజు 30వేల రూపాయలు ఆర్థిక సహాయం వారికి అందజేశారు .ఈ వ్యాధి లక్షలో ఒకరికి ఒచ్చు అరుదైన వ్యాధి.(ప్లాస్మా ఎక్చేంజ్,ఇంట్రావీనస్ ఇమ్యునోగ్లోబులిన్ ) చికిత్స ఖర్చుకు ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు.ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరొకటి లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జేర్కొని విరేష్, నూకల అశోక్ కుమార్,నేనావత్ జలేందర్,నేనావత్ సతీష్ నాయక్, బంకుల కిశోర్ ,ప్రసాద్ గౌడ్,వాలేశెట్టి సాయి కుమార్, బుద్ధి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో
## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. గణపురం రాజు ఆధ్వర్యంలో...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పెద్దపులి నాగారం గ్రామంలో.. పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# రాంబాల్ నాయక్, అక్రమ్‌లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శ

### తండ్రి, సోదరుడి మృతిపై సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ





కేశంపేట, జూన్ 2, 7 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):తెలంగాణ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మంగళవారం కేశంపేట మండలంలోని పొడగుట్ట తండాలో మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ సభ్యుడు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ నివాసానికి వెళ్లారు. ఇటీవల రాంబాల్ నాయక్ తండ్రి మూడవత్ గోప్య నాయక్ మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.అలాగే, అదే శుక్రవారం చౌదర్‌గూడ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్రమ్ ని కూడా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శించారు. అక్రమ్ సోదరుడు ఖాజా పాషా అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన భౌతికదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన "ఇలాంటి సమయంలో మనమంతా మానవతావాదులమై, బాధిత కుటుంబానికి అండగా నిలవాలి" అని అన్నారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు ఆఫీస్, మాజీ సర్పంచ్ బాబురావు, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంచందర్, బీఆర్ఎస్ నేతలు ఘనపూర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## పెంజర్ల బీఆర్ఎస్ గ్రామ కమిటీ
# అధ్యక్షుడిగా జంగయ్య

కొత్తూరు, జూన్ 27(మన సాక్షి గొంతుక ప్రతినిధి):కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ బీఆర్ఎస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సంగుడం జంగయ్యను, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నూతన నాయకుడు అందరి సహకారంతో ముందుకు సాగాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నేతల బాధ్యత. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి" అని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జంగయ్యకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శక్తిని పెంచే దిశగా ముందడుగు వేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వనం బాల్‌రాజ్, గ్రామ ఉపాధ్యక్షుడు రాములు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీమయ్య, మాజీ వార్డు మెంబర్ పోచయ్య, మాజీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యుడు బీరయ్య, రైతు కోఆర్డినేటర్ శేఖర్, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేతలు సూచించారు.

# ఎఫ్ టిఎల్,బఫర్ జోన్ లో ఇందిరమ్మ ఇండ్ల అనుమతులు నిలిపివేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్



జూన్ 27 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం) భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు కి ఆత్మకూరు మండల శాఖ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది, తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో అవకతకుల జరుగుతున్నాయని,ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో చెరువులో బఫర్ జోన్ ఎఫ్ టిఎల్ పరిధిలో ఉన్నటువంటి ఇండ్లను తొలగించడం చేస్తూ ఉంటే,ఆత్మకూరు మండల కేంద్రంలో మాత్రం ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన చెరువులో ఇల్లు కట్టడానికి ప్రయత్నిస్తున్న అక్రమదారులు వారి పైన చర్యలు తీసుకోవాలని,వెంటనే ఆ యొక్క ఇంటి నిర్మాణం నిలిపివేయాలని ఎమ్మార్వో, ఎంపీడీవో,కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య,జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్,గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బిజెపి నాయకులు సాయి రెడ్డి,చంద్రారెడ్డి,కొత్త భాస్కర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్,బండారు సాయి తదితరులు పాల్గొన్నారు,

# ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలి

### అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మంకాల విజయమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు వైద్యం కోసం ప్రతిరోజు 70 మంది రోగులు ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. తుర్కగూడ, కప్పపహాడ్, ఎలిమినేడు, మాదాపురం, జబ్బర్ గూడ, పోచారం గ్రామాల నుంచి వస్తున్నారని తెలిపారు. కానీ వచ్చే రోగులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సరిపడా సిబ్బంది ఉన్న అటెండర్ లేరన్నారు. వెంటనే ఎలిమినేడు ఆసుపత్రికి అటెండర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేదలకు అందరి ద్రాక్షగా మారిందన్నారు. పేదల కోసం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు సౌకర్యాలు మౌలిక వసతులు పెంచి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి దేవరకొండ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# టిప్పర్ బైక్ ఢీ..




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి గాయలైన సంఘటన శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... యాచారం మండలం గున్ గల్ గ్రామానికి చెందిన దార మహేందర్ వండర్లా జంక్షన్ నుంచి కొంగరకలాన్ గ్రామం వైపు కు తన యొక్క ద్విచక్ర వాహనం నెంబర్ (ఏపీ29 బిఎఫ్9890) వెళుతుండగా కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లే టీ జంక్షన్ వద్దకు వెళ్లేసరికి తన ముందు వెళ్తున్న ఒక అశోక్ లేలాండ్ కాంక్రీట్ మిక్సర్ వాహనం నెంబర్ (టీజీ07 యూజీ1331) సడన్గా కుడివైపునకు తిప్పి బైక్ను బలంగా ఢీ కొట్టినాడు. ఈప్రమాదంలో బైక్ ను నడిపిన దార మహేందర్ తలకు బలమైన గాయం కావడంతో చుట్టుపక్కల వాళు ళ 108 అంబులెన్స్ కు కాల్ చేసి చికిత్స నిమిత్తం కామినేని హాస్పిటల్ కు తరలించారు. దార మహేందర్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఆదిభట్ల పోలీసులు తెలిపారు.




## మెడికాల్ షాపు దగ్ధానికి కారుకులైన వారిని గుర్తించి శిక్షించాలి

### జిల్లా యువజన విభాగం నాయకులు ఉమ్మినేని రమేష్

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం (యెల్) గ్రామంలో గురువారం ది 26-06-2025 జరిగిన సంఘటన.సంవత్సరం క్రితం రూల్స్కు వ్యతిరేకంగా నడుపుతున్నా వెంకట గాయత్రి మెడికల్ షాప్ను అధికారులు తనిఖీ చేసి ది 15-05-2024 నా ఆ షాపు సీట్ చేసి అట్టి వ్యక్తి కల్యాణపు కిరణ్ కుమార్కు నోటీసులు ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం గురువారం నాడు అట్టి మెడికల్ షాపు షార్ట్ సర్క్యూటా లేదా ఎవరైనా తగలబెట్టారా అనేది పోలిసులు సమగ్ర విచారణ జరిపించి అసలైన నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలుతీసుకోవాలని కోరుత్తున్నాము. అలాంటి దురదుష్ట కరమైన సంఘటణాలనుఆసరా చేసుకొని కొంత మంది సంఘ విద్రోహ శక్తలు వారి యొక్కరాజకియ లబ్ధి కోసం ఇటువంటి సంఘటనకు సంబధంలేనివ్యక్తులను దీనిలోకి లాగి వారి యొక్క వ్యక్తిత్వాన్ని మరియు వారియొక్క మనోభావాలను దెబ్బతీయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థంలో ఇటువంటి చర్యలు చాలా నీచమైనవి. ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారికి తొందరలోనే ప్రజలు బలంగా బుద్ధి చెప్పే రోజులు వస్తాయి. ప్రజలు అందరు గమనిస్తూన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి తొందరలోనే ప్రజలు బలంగా బుద్ధి చెప్పే రోజులు వస్తాయి. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తూన్నాము.గోవిందపురం (యెల్)లో మూసివేసిన మెడికల్ షాప్ దగ్ధమైన ఘటనలో పోలీస్ వారు నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. గోవిందాపురం గ్రామానికి చెందిన పలువురు కోరుకుంటున్నారు దగ్ధం అవ్వడానికి ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఉండదని అక్కడ ఉన్న పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. లేదా ఎవరైనా కావాలని చేసిన దానిని మేము పూర్తిగా ఖండిస్తున్నాం.పోలీస్ విచారణలో పూర్తి నిజాలు బయటికి వస్తాయి. గ్రామంలో జరిగిన హత్యకు దీనికి ఎటువంటి సంబంధం లేదు అయినప్పటికీ కావాలని ఒక రాజకీయ పార్టీ పెద్దపెద్ద నాయకులు సంఘంలోకి దిగి దీనిని రాద్ధాంతం చేసి కక్షపూరితంగా మాట్లాడుతున్నారు వారి చర్యల కారణంగా గ్రామంలో శాంతియుత వాతావరణానికి భంగం కలుగుతుంది. కావున పోలీస్ సంఘటనను విచారించి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## బోడకొండ జలపాతాన్ని సందర్శించిన సీపీ సుధీర్ బాబు

-అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన సీపీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:బోడకొండ జలపాతాన్ని సందర్శించిన సీపీ సుధీర్ బాబు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిధిలోని బోడకొండలోని జలపాతాన్ని శుక్రవారం సందర్శించిన రాచకొండ కమీషనర్ జి. సుధీర్ బాబు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... వర్ష కాలం ప్రారంభ దశలో ఉంది. బోడకొండ జలపాతాన్ని సందర్శించడానికి పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. జలపాతాన్ని సందర్శించడానికి వచ్చే పర్యాటకులు ఎలాంటి ప్రమాదలకు గురికాకుండా అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, మంచాల సీఐ మధు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను నిర్మూలించాలి...యువతను రక్షించడం మన సామాజిక బాధ్యత

## తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్



మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం మన దేశానికి నిజమైన సంపద ఏమిటంటే యువశక్తి. నేడు ఈ యువశక్తి పక్కదారి పట్టిపోతుండటంతో దేశ భవితవ్యమే ప్రశ్నార్థకం అయింది. నేటి యువత మత్తు పదార్థాల బానిసలుగా మారిపోతుండటం ఒక ఘోర విషాదం. డాన్స్ ఫ్లోర్లలో ప్రారంభమయ్యే ఈ మత్తు ప్రయాణం చివరకు జీవితాన్ని గల్లంతు చేస్తోంది.స్నేహితుల ఒత్తిడి, ఆనందం పేరుతో చిన్న చిన్న పదార్థాలను వాడటం ప్రారంభమవుతుంది. కానీ కొద్దికొద్దిగా అది అనుసంధానంగా మారుతుంది. తొలుత "టైమ్ పాస్", తర్వాత "డేలీ నీడ్", ఆ తరువాత "లైఫ్ డిపెండెంట్" స్థాయికి చేరుతుంది. ఆ దశలో వారికి కుటుంబం, చదువు, ఉద్యోగం, భవిష్యత్తు అన్నీ తిరస్కరించిన విషయాలవుతాయి.మత్తులో మునిగిన యువకుడు ఒక్కతనికే కాకుండా కుటుంబాన్ని కూడా చీకట్లో నెట్టేస్తాడు. తల్లిదండ్రుల కన్నీళ్లు, సమాజపు నిర్లక్ష్యం, జీవితంలో కలలన్నీ చిత్తవుతాయి. ఒకసారి ఈ దారి ఎక్కినవారిలో చాలా మంది తిరిగి బయటికివచ్చే అవకాశం ఉండదు.మత్తును నిర్మూలించాలి... ఇది ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరిది.!అధికారులు, పోలీసు శాఖ, విద్యాసంస్థలు మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో, ప్రతి తల్లిదండ్రులో, ప్రతి గురువులో ఈ మత్తు వ్యతిరేక పోరాటం మొదలవాలి.పాఠశాల స్థాయిలో నుంచే డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి.పిల్లల ఆచరణ, మాటలు, మిత్రుల పరిధిపై తల్లిదండ్రులు గమనించాలి.అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి.స్నేహితుల మద్దతుగా, ప్రోత్సాహంగా మత్తు నుంచి బయటపడే వారికి సహాయం చేయాలి.నువ్వు ఒక్కడిని కాపాడితే... ఒక కుటుంబాన్ని కాపాడినట్టే.యువత మత్తులో పడకుండా కాపాడే బాధ్యత మనందరిది. ఒక్క విద్యార్థిని మత్తులోంచి బయటపడేలా చేయగలిగితే, అది చీకట్లో దీపమై నిలుస్తుంది. మానసికంగా అణగారిపోయిన యువతకు ప్రేరణను ఇవ్వాలి. ఆటలు, సంగీతం, సేవా కార్యక్రమాలు, సాహిత్య ప్రవృత్తుల వైపు మళ్లించాలి.మన సమాజం కోసం, మన భవిష్యత్ తరం కోసం, మన దేశ రక్షణ కోసం డ్రగ్స్‌ను నిర్మూలించాలి.డ్రగ్స్ బారి నుండి యువతను రక్షించాలి.ఇది ఒక్క రోజు పోరాటం కాదు...నిత్య సంకల్పం కావాలి.

# డిప్యూటీ సీఎం కి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకలుగా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయుల మల్లు భట్టి విక్రమార్కగత ప్రభుత్వంలో అసెంబ్లీలో మధిర హాస్పిటల్ గురించి ప్రస్తావించి వంద పడకల హాస్పిటల్ గా మార్చాలని పట్టుబట్టి 34 కోట్ల రూపాయల నిధులతో వంద పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగింది కానీ నిధులు సరిపోక అసంపూర్తిగా మిగిలిపోయిన 100 పడకల హాస్పిటల్ లో మౌలిక వసతుల కోసం అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలు కోసం ఈరోజు నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినారు. వెంటనే మదిర పట్టణం లోని వంద పడకల హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది, మౌలిక వసతులు ఏర్పాటు కోసం ఈ నిధులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా మధిర వంద పడకల హాస్పిటల్ కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క కి మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ ఆధురి శీను, రామారావు ఎండి రహీం, ఓబుల్ లక్ష్మారెడ్డి బొల్లెపోగు సత్యానందం మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే

## శంకరన్న సొంత నిధులతో మట్టి రహదారి అభివృద్ధి

శ్రీరంగాపూర్, జూన్ 27(మన సాక్షి గొంతుక ప్రతినిధి):శ్రీరంగాపూర్ మండలం నుంచి అయోధ్యపూర్ తండా వరకు ప్రధాన రహదారిగా ఉపయోగిస్తున్న మార్గం మట్టి రహదారిగా ఉండటంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు వ్యక్తిగత నిధులతో మరమ్మతుల పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ప్రయాణించే సమయంలో ఎదురయ్యే అసౌకర్యానికి ఇది ఒక మంచి పరిష్కారంగా నిలిచే అవకాశముంది.మట్టి రహదారి సమతలంగా చేయడంతో రవాణా మరింత సులభతరం కానుంది.ఈ పనుల పర్యవేక్షణను మాజీ ఎంపీపీ మంగులాల్ నాయక్ చేపట్టారు. నాణ్యత ప్రమాణాల మేరకు ప్రతి దశలో పని సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శశి నాయక్, గ్రామ పెద్దలు, యువత, స్థానికులు పాల్గొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యం. సమస్యను అర్థం చేసుకుని, వెంటనే చర్యలు తీసుకున్నాం" అని శాసనసభ్యుడు పేర్కొన్నారు.





## మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తు అంధకారం అవుతుంది

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక కుటుంబాలు ముఖ్యంగా యువత మత్తుకు బానిసలు అవుతున్నారని మధిర రూరల్ సీఐ మధు అన్నారు. కిష్టాపురం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల విద్యార్థులు తమ లక్ష్యసాధనకు దూరం అవుతారని సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు ఆకర్షితులవుతారని ఫలితంగా వారి జీవితం అంధకారంలో మగ్గుతుందన్నారు. అందుకే విద్యార్థులు తమ గ్రామాల్లో తల్లిదండ్రుల సహాయంతో యువతను మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చైతన్యం చేయాలని సూచించారు.జూన్ 26 న ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరినీ చైతన్యం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూభారతదేశంలో మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి వార్షిక దినోత్సవాన్ని పాటించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు అందులోభాగంగానే మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్య ప్రచారాలు ర్యాలీలు పోస్టర్ రూపకల్పన మరియు అనేక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను అధ్యాపకులు సత్యం రామయ్య బుచ్చయ్య స్యాంసన్అనిల్ సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆదిభట్ల పిఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రాచకొండ సి పి సుధీర్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల:రాచకొండ సీపీ సుధీర్ బాబు శుక్రవారం ఆదిబట్ల పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దొంగతనం కేసుల్లో రికవరీ రేటును మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఎన్ బీ డబ్ల్యూ , పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కే పి వి రాజు, ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అధికారులతో రివ్యూ నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో గల యం.యల్.ఏ క్యాంప్ ఆఫీస్ నందు కార్పొరేషన్ పరిధిలో గల వివిధ అంశాల పై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్న నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ ఆర్.జ్ఞనేశ్వర్ డి.ఈ.ఈ శ్రీ వెంకన్న, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్రీ నాగేందర్ రెడ్డి మరియు వర్క్ ఇనస్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై జరిగే దాడిని తీవ్రంగా ఖండిస్తూ- ప్రత్యేక రక్షణ చట్టం విడుదల చేయాలని

### ప్రభుత్వాన్ని కోరిన టీజేయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

జూన్ 27 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తూ మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు,ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ ,మండల ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ ,మండల కోశాధికారి కట్టెకోల రమేష్ ,టీ జే యూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ ,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు ,జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ ,మండల కార్యవర్గ సభ్యులు సోలిపురం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## తల్లిదండ్రుల ఆశా కిరణం చారి అరవింద్ (రాజు).

### ప్రమాద శాతం మృతి చెందిన యువకుడి కి సంతాపం తెలిపిన. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు. కీసర సంకీర్త రెడ్డి.



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక. ఇటీవల మహబూబాబాద్ జిల్లా. పట్టణంలో ప్రమాదవశాత్తు ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కోని. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామానికి చెందిన. చారి అరవింద్ (రాజు).(23) అనే యువకుడు గురువారం అక్కడికక్కడే మృతి చెందిన సంఘటనలో. అరవింద్ మృతదేహాన్ని. మహబూబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం. ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం. సుబ్లేడు.లో ఉన్న ఆయన స్వగృహానికి. తీసుకురాగా. యువకుడి మృతి పట్ల, తిరుమలాయపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కీసర సంకీర్తన రెడ్డి.పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ నాన్న ల ఆశయాలకు తీవ్ర విఘాతం కలిగింది బంగారం లాంటి భవిష్యత్తు ఉన్నటువంటి నవ యువకుడు లేడనే నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాము.అన్నారు ఏ తల్లిదండ్రులకు ఇలాంటి కడుపుకోత కలగకూడదు అని ఆశిస్తూ మృతుడి .కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, మెట్టు వెంకటేశ్వర్లు,నేతగని సురేష్, కామెల్ల సైదులు,గండమల్ల సూరయ్య,పోలెపొంగు శంకర్, వంగూరి యల్లయ, నివాళి అర్పించడం జరిగింది.

## అంధకారంలో లడక బజారు రోడ్డు



మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్గత మూడు సంవత్సరాల నుండి లడక బజారులో వాటర్ ట్యాంక్ దగ్గర నుండి పురుషోత్తం గారు ఇంటి వరకు వీధి దీపములు ఒకటి రెండు మాత్రమే వెలుగుతున్నాయి ఎన్నో పర్యాయములు మున్సిపాలిటీ సిబ్బందికి తెలియ చేయడం జరిగినది ఆ సమయంలో వారు ఒకటి రెండు దీపములు వెలిగించి మా వద్ద దీపములు లేవని తెలియజేస్తున్నారు. దీనివలన ఈ వీధిలో నివసించే వారికి ఈ వీధి ద్వారా ప్రయాణం చేయువారికి చాలా కష్టంగా ఉంటుంది ఇదే వీధిలో శ్రీ స్వామి అయ్యప్ప వారి దేవాలయం కూడా ఉండి ఉన్నది దేవాలయం కు వచ్చు భక్తులు మహిళలు వృద్ధులు చిన్నారులు లకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.కావున ఈ వీధి ప్రజలు మీద దయ ఉంచి వీధి దీపములు సంపూర్ణంగా వెలిగే విధంగా ఏర్పాటు చేయగలరని కాలనీ వాసులు కోరుతున్నారు.

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపేందర్



తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ తిరుమలాయపాలెం మండలంలో జులై 9 న జరగబోయే దేశవ్యాప్త సమ్మె గురించి మండల కమిటీ మీటింగ్ జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని.ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా కఠినంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగో లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది 2014 సంవత్సరం నుండి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక హక్కులను హరిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ మెంబర్ రామదాసు, సిఐటి జిల్లా నాయకులు వసపంగు వీరన్న, మధ్యాహ్న భోజనం మండల అధ్యక్షురాలు పద్మ కళ్యాణి, ఉప్పమ్మ, జ్యోతి, భద్రమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ రవి, వెంకన్న, ఎస్కే పాషా, ఎస్కే బషీర్, అంగన్వాడి టీచర్ పద్మ, హమాలీ యూనియన్ నాయకులు అశోకు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

### యావత్ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి

## జై కొడుతున్న వేళ...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9,000 కోట్ల పంట పెట్టుబడి సాయం నేరుగా జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పల్లెప్రాంతాల్లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది అని బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇది రైతు సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. మాటల కంటే చేతలే గొప్పవి. రైతన్నకు గౌరవం ఇచ్చే పాలన ఇదే. మట్టివాడిని దైవంగా చూసే దృక్పథమే ఈ ప్రభుత్వానికి ఉంది" అని పేర్కొన్నారు.రైతన్న కష్టానికి ప్రభుత్వ మద్దతే గట్టి భరోసా. ఇది నాటిన ప్రతి విత్తనంలో నమ్మకాన్ని నాటిన చర్య" అన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. 500 రూపాయల గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లు, ఆరోగ్య బీమా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు , ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో పథకాలు అమలుచేసి పేద ప్రజల కు అండగా నిలుస్తుంది అని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి యువకులు ,కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని తెలియజేశారు.

## వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి

### లిగౌరరాజు ధనలక్ష్మిచేగొండి వెంకయమ్మలి



మన గొంతుక గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మధిరలోని ప్రభుత్వ హాస్పిటల్ సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు పేషెంట్లకు సరిపడా పడకలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బిల్డింగ్ వర్షం కురవడం వల్ల నీళ్లు కారుతున్నాయి తేమగా ఉండటం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషంట్లకు సరిపడా వసతులు వైద్యం అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన బిల్డింగ్ నిరుపయోగంగా మారిందని అన్నారు. రోగని దారుణ పరికరాలు ఎక్కువ రోజులు పని చేయించకపోవడం వల్ల నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. మధిర ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద హాస్పిటల్ ప్రారంభించకపోవడం మధుర నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.



## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుక /మల్యాల చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలకేంద్రంలోని శుక్రవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో కల్యాణలక్ష్మి/షాది ముభరక్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన చొప్పదండి శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం.కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగుల పేట సంజీవ్, రాం లింగా రెడ్డి ,కంచర లక్ష్మణాచారి, మిట్ట్రీ శ్రీను,ఎండి ఇమామ్, నక్క అనిల్, కంటే అరుణ్, నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం రామాంజనేయులు, హరినాథ్, ముదాం మల్లేశం, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా గూడూరు లెనిన్



మన గొంతుక గొంతుక జనగామ/ జూన్ 27:- ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్) జాతీయ మండలి సభ్యుడిగా జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో జరిగిన ఎన్నికల్లో గూడూరు లెనిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజా సమస్యల పై తనదైన శైలిలో స్పందించే గూడూరు లెనిన్ పాలకుర్తి మండల కేంద్రానికి చెందినవాడు. ఉన్నత విద్యావంతుడు,కవి,రచయిత గా బహుభాషా కోవిదుడిగా పేరున్న లెనిన్ పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా, సేవ్ పాలకుర్తి ఫోరం వ్యవస్థాపక కార్యదర్శిగా, హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపకుడిగా, సోమనాథ కళా పీఠం, స్టూడెంట్ ఫర్ సేవ, పలు సేవా, స్వచ్ఛంద సంస్థలలో సభ్యులుగా వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పదవి చేపట్టడం పట్ల పలువురు జర్నలిస్టులు, మిత్రులు శ్రేయోభిలాషులు లెనిన్ కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ, తన పై నమ్మకంతో జాతీయ స్థాయి పదవికి ఎన్నుకున్నందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందంలకు కృతజ్ఞతలు తెలిపుతూ.. జర్నలిస్టుల సమస్యల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, జాతీయ మండలి సభ్యుడిగా నాపై భాద్యతలు మరింత పెరిగాయని లెనిన్ అన్నారు.అనంతరం లెనిన్ కు నియామక పత్రం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ టిడబ్ల్యుజేఎఫ్ సంస్థ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధ సంస్థగా పనిచేస్తుందని, టిడబ్ల్యుజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా ఎన్నికైన సభ్యులు ఐఎఫ్ డబ్ల్యూజే లో సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ మండలి సభ్యుడు కుడితాడు బాబురావు, సమితి సభ్యులు గోపాల్, జనగామ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, ఉపాధ్యక్షులు జానకీరామ్, మధు కృష్ణ, సభ్యులు భగీర్తి నరేష్, రంజిత్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## జులై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...





మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్జులై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు.మధిర సీఐటీయూ ఆఫీసు నందు సీఐటీయూ కన్వీనింగ్ కమిటీ పడకంటి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. అంతేకాకుండా కార్మికులకు 26 రూపాయలు వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, వెల్ఫేర్ పండులోకి వచ్చిన చందా నిధులతో నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజ్ ఇవ్వాలని ఫంక్షన్ తో సహా సమగ్ర సామాజిక పద్ధతిలో భాగస్వామ్యాలను చేయాలని తదితర 20 డిమాండ్లతో కూడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జులై 9 వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెలోసంఘటన కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో హమాలీలు ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.